శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కొమ్మలపూడిలో భూ వివాదం



**మనుబోలు,నవంబర్ 13,ప్రభాతవార్త :** మండలంలోని కొమ్మలపూడి గ్రామంలో భూ వివాదం వివాదస్పదంగా మారింది.సోమవారం ఉదయం ఈ భూ వ్యవహారం ఇరువర్గాల వారు తహాశీల్దార్ కి,పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేసుకున్నారు.దీనికి సంబందించి పూర్వపరాలు ఈ విధంగా ఉన్నాయి మండలంలోని జట్లకొండూరుసత్రంలో నివసిస్తున్న ఆనంద్ రావు కు 30 సంవత్సరాల క్రితం కొమ్మలపూడి లో నివసిస్తూ సర్వే నెంబర్ 100 లో మూడు ఎకరాలకు సంబందించి డి-ఫారం పట్టా ఉండేదనీ,ఆ భూమిని దక్కించుకునేందుకు మనిమాల శేషురెడ్డి ప్రోత్సాహంతో ఆ భూమిని దక్కించుకునేందుకు పలువురు అగ్రవర్ణాల వ్యక్తుల పైన ఎస్సిఎస్టీ కేసుకై ఫిర్యాదు చేసాడు.అదేసమయంలో సిపిఎం పార్టీ నాయకులు తలారి దేవదానం,బైరిపోగు భాస్కర్ ఆధ్వర్యంలో తనకున్న భూమిని లాక్కోనేందుకు ప్రయత్నిస్తున్నారనీ,తనకు అన్యాయం జరుగుతుందనీ,తన దగ్గర వున్న అడంగల్ కాపీలను మీడియాకు చూపించారు.అనంతరం మణిమాల ఆదినారాయణ రెడ్డి,కొండ్రాడ్డి ఉమామహేశ్వరరెడ్డి తాహాశీల్ధార్ కార్యాలయం వద్ద విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఆనందరావు తమ పై తప్పుడు ఎస్సిఎస్టీ కేసుకు ఫిర్యాదు చేశారనీ ఖండించారు.పదిహేను సంవత్సరాల క్రితం దాసి నర్శయ్య,కనికి శివశంకర్ కు ఆ భూమిని అమ్మేశారనీ చెప్పారు.ప్రస్తుతం రీ సర్వే జరుగుతున్నందున గొడవలు వద్దు సర్ధుకొమని చెప్పినందుకు తమ పై తప్పుడు కేసులు పెట్టడం ఎంత వరకు సమంజస మనీ నిలదీశారు.ఈ విలేకర్ల సమావేశంలో మాజీ ఉపసర్పంచ్ కుదురు రఘురామయ్య మాట్లాడుతూ ఎప్పుడో భూములను అమ్మేసుకోని ,మల్లి తనకు భూములు ఉన్నాయనీ చెప్పడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.అనంతరం తహాశీల్ధార్ కు ఆనందరావు పై ఫిర్యాదు చేశారు.వీరి వెంట రౌతు ఏడుకొండలు,కనికి శివశంకర్,దాసి నర్శయ్య,రౌతు పెద్ద ఏడుకొండలు,భక్తవత్సలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ భూ వివాదం పై తహాశీల్ధార్ ను వివరణ కోరగా ప్రస్తుతం కొమ్మరపూడి లో రీ సర్వే జరుగుతుందనీ,అధికారులను పంపి ,సమస్యను పరిశీలిస్తానని తెలిపారు.

## కలువాయమ్మ ఆలయంలో అమావాస్య పూజలు



**కలువాయి నవంబర్ 13 ప్రభాతవార్త** కలువాయి గ్రామ దేవత శ్రీకలువాయమ్మ అమ్మవారి దేవస్దానం నందు సోమవారం అమావస్యపూజలను విశేషంగా నిర్వహించారు. అందులో భాగంగా దేవి మూల మం త్ర హోమాలను నిర్వహించగా మహాగణపతి,మృత్యుంజయ, శ్రీలక్ష్మీదేవి మూల మంత్ర హోమాలను నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో సుగంధ,పరిమళ ద్రవ్యాలను హోమం నందు సమర్పించి అనంతరం అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతు గ్రామ సుభిక్షిం కొరకు గ్రామంలో సర్వరోగ,సర్వదోషాలు నివారణార్దం, ప్రతి మాసం అమావస్యనాడు అమ్మవారి సన్నిధి నందు దేవి మూల మంత్ర హోమాలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో భక్తులకు పూజా కార్యక్రమాల అనంతరం తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## శంభులింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



**విడవలూరు, నవంబర్13, ప్రభాతవార్త** విడవలూరు యలగాలమ్మగుంట గ్రామంలో వెలిసియున్న శ్రీ శాంభవి సహిత శంభులింగేశ్వరస్వామికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారికి ఉదయం అభిషేకం,అర్చన,పూల అలంకరణ చేయడంతో పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు.మధ్నాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

**అయ్యప్పస్వామికి వైభవంగా పడిపూజు......**

మండలంకేంద్రం అరుంధతివాడ కాలనీలో అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం అయ్యప్ప భక్తులు వైభవంగా వివిధ రకాల అలంకరణలు చేశారు.స్వామివారికి పంచామృతాభిషేకం, పూలఅలంకరణ, చేశారు.అనంతరం అయ్యప్ప భక్తులు భక్తిగీతాలు,ఆలపించారు.ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా బండ్ల ప్రతీప్ కుటుంబ సభ్యులు,నల్లబోతు పెంచలయ్య,మరియ్యమ్మ,స్రవంతి,బాలజీలు వ్యవహరించారు.

## వైభవంగా పల్లకీ సేవ



**కోవూరు, నవంబరు13ప్రభాతవార్త** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ పార్వతి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం ప్రాత:కాలమునే స్వామివారికి విశ్వనాథ సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకీ సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా సురేష్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సురేష్, ధర్మకర్తలు పి. మోహన్, ఏ. హనుమారెడ్డి, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## నేటి నుంచి 11 వేల నర్మద బాల లింగాలతో పూజలు



**కోవూరు, నవంబరు 13 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక మాసం పురస్కరించుకుని నర్మద నది నుంచి సేకరించి 11 వేల నర్మద బాల లింగాలతో ప్రత్యేక అభిషేక పూజలను మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య తెలిపారు. వీటితో పాటు ఏకముఖి నుంచి 14 ముఖములు గల రుద్రాక్షలతో ఏర్పాటు చేసిన సిద్ధమాలతోపు కూడా ప్రత్యేక అభిషేక పూజలను చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# 103 కరవు మండలాలు ప్రకటించడం దారుణం

### శాఖలకి తేడా తెలియని గోవర్ధన్‌రెడ్డికి డాక్టరేటా
### ఇరిగేషన్‌కి ఖర్చు చేసింది రూ.23 వేల కోట్లు
### ఆ పదవిలో కొనసాగితే అర్హత కాకాణికి లేదు

**నెల్లూరు నవంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రవ్యాప్తంగా 470 కరువు మండలాలు ఉంటే, వైసీపీ ప్రభుత్వం 103 మండలాలని మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడం దారుణమని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తీవ్ర కరువు నెలకొందని, దీంతో వరిసాగు తగ్గిపోయిందని, అక్టోబర్‌లో లోటు వర్షపాతం నమోదు అవడం 70ఏళ్ళ తరువాత ఇదే మొదటసారన్నారు. వ్యవసాయం, ఇరిగేషన్ మంత్రులు కనీసం సమీక్షలు నిర్వహించడకపోవడం వలనే రాష్ట్రవ్యాప్తంగా కరువు నెలకొందని ఆయన ఆరోపించారు. కడప జిల్లాలో అసలు కరువే లేదని, ఆ జిల్లాలో ఏ ఒక్క మండలం కూడా కరువు మండలంగా ప్రకటించకపోవడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. కరువు ప్రాంతాలను పర్యటిస్తుంటే కడుపు తరుక్కుపోతోందని, రాష్ట్రంలో కరువులేని మండలమే లేదని చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో కరువును సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని, వైసీపీ అసలు కరువే లేదని ప్రకటిస్తూ రైతులను మోసం చేస్తోందన్నారు. రాయలసీమ బిడ్డనని చెప్పుకునే జగన్ ఆయా జిల్లాల రైతులను నిట్టనిలువునా ముంచేస్తున్నాడని విమర్శించాడు. 63 వేలకోట్లు టీడీపీ హయాంలో ఇరిగేషన్ కోసం ఖర్చు చేస్తే, వైసీపీ కేవలం రూ.23వేలకోట్లు మాత్రమే ఖర్చు చేసిందని సోమిరెడ్డి వివరించారు. వరికి రూ.25వేలు, వాణిజ్య పంటలకు రూ.50వేలు, వేరు శనగ, జొన్న రూ.25వేలు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కరువు



సమయంలో టీడీపీ హయాంలో పశువులకు పశుగ్రాసంతో శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి ఇరిగేషన్, వ్యవసాయశాఖమంత్రులు కరువు ప్రాంతాలలో పర్యటిస్తే వారికి ఏఏ మండలాలు కరువు మండలాలు అనేది తెలుసుండేదన్నారు. ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు దోచుకోవడం దాచుకోవడమే పనిగా పెట్టుకుని రైతాంగాన్ని విస్మరించారని దుయ్యబట్టారు. తక్షణమే వ్యవసాయశాఖామంత్రి రాష్ట్రంలో పర్యటించి కరువు మండలాలను పూర్తిస్థాయిలో గుర్తించి అక్కడ రైతాంగానికి న్యాయం చేయాలన్నారు.గోవర్ధన్‌రెడ్డి కరువు మండలాలు గురించి చెప్పమంటే అది తనకు సంబంధంలేదని, అది విపత్తుల శాఖ చూసుకుంటుందని చెప్పడానికి నీకు సిగ్గుగా లేదా కాకాణి గోవర్ధన్‌రెడ్డిని సోమిరెడ్డి సూటిగా ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయినప్పటి నుంచి 9సార్లు విపత్తులు వచ్చాయని, ఏ ఒక్క విపత్తుని ఈ ప్రభుత్వం ధీటుగా ఎదుర్కొని రైతులను ఆదుకోలేకపోయిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. జగన్‌మోహన్‌రెడ్డి విపత్తు కవల పిల్లలని చంద్రమోహన్‌రెడ్డి ఏద్దేవా చేశాడు. వ్యవసాయశాఖకి, విపత్తుల శాఖకి తేడా తెలియని గోవర్ధన్‌రెడ్డికి డాక్టరేట్ ఎలా వచ్చిందో అర్థం కావడం లేదన్నారు.

# శైవ క్షేత్రాలకు ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులు

**కావలి, నవంబరు 13 ప్రభాతవార్త** కార్తీక మాసంను పురస్కరించుకుని కావలి ఆర్టీసీ డిపో నుండి ప్రఖ్యాత శైవక్షేత్రాలకు బస్సు సర్వీసులను నడుపుతున్నట్లు కావలి ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు.సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆర్టీసీ అందుబాటు చార్జీతో తక్కువ ఖర్చుతో రాష్ట్రంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలు దర్శించే అవకాశం కల్పిస్తుందన్నారు. కార్తీక సోమవారం ఒకే రోజున పంచారామాల దర్శనం (ఐదు ప్రముఖ శైవక్షేత్రాలు) చేసేందుకు ప్రత్యేక బస్సును నడుపుతున్నామన్నారు. ఈ



బస్సును ఈ నెల 17వ తేది రాత్రి కావలి ఆర్టీసీ నుంచి బయలుదేరుతాయన్నారు. సోమవారం అమరావతిలోని అమరా రామం, భీమవరంలోని సోమేశ్వరాలయం, పాలకొల్లులోని క్షీరా రామం, సామర్లకోటలోని కొమరా రామం దర్శించుకొని మంగళవారం ఉదయం 7 గంటలకు కావలికి చేరుతుందన్నారు. ప్రతి నెల ఏర్పాటు చేస్తున్న అరుణాచలం గిరిప్రదక్షణ బస్సు ఈ నెల 26వ తేది ఉదయం 8 గంటలకు ఇక్కడ బయలుదేరుతుందన్నారు. తిరుపతి, చిత్తూరు మీదుగా వేలూరులోని బంగారు దేవాలయం దర్శనం, రాత్రి 10 గంటలకు అరుణాచలం చేరుతుందన్నారు. గిరి ప్రదక్షణ అనంతరం ఉదయం 7 గంటలకు అక్కడ బయలుదేరి సాయంత్రం 4 గంటలకు బస్సు కావలికి చేరుతుందన్నారు. కార్తీక పౌర్ణమి రద్దీ దృష్ట్యా భక్తులు ముందుగా టికెట్లను ముందే రిజర్వేషన్ చేసుకోవాలన్నారు. అవసరమైతే అదనంగా బస్సులు నడుపుతామన్నారు. కార్తీక మాసంలో ప్రతి రోజు ఉదయం కావలి నుండి శ్రీశైలంకు ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు డియం శ్రీనివాసులు తెలిపారు. ఈ సమావేశంలో కె.వి.ఆర్.బాబు, ఎస్.కె.ఖాజామొహిద్దీన్,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డాకారపు రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దీపావళి సంబరాలు

ఫోటోలు: నందా మాల్యాద్రి













# నలిశెట్టిపై దాడి హేయం.. వైకాపా రౌడీలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**నెల్లూరు,నవంబరు13 ప్రభాతవార్త-విద్య** ఇసుక రీచ్‌లలో జరుగుతున్న అక్రమాలపై ప్రశి ్నంచి నందుకు తమ పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్‌పై వైకాపా పార్టీకిచెందిన రౌడీలు దాడి చేయటం హేయమని దీనిని తమ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పేర్కొన్నారు. దాడిని వ్యతిరేఖిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌నుండి విఆర్‌సి కూడలి వరకు భారీ ర్యాలని నిర్వహించి ధర్నాందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సుజయ్‌బాబు మాట్లాడుతు జిల్లాలోని సంఘం మండలం దువ్వూరు ఇసుక రీచ్‌లో భారీ అక్రమాలు జరుగుతున్నాయని, దీనికి ప్రభుత్వ పెద్దల సహకారం కూడా ఉందన్నారు. ఈ అక్రమాలను ప్రశ్నిస్తే తమ నాయకులపై దాడులకు పాల్పడటం అప్రజా స్వామికమన్నారు. ఇసుక రీచ్‌లో లారీలను అడ్డుకునేందుకు వెళుతున్నతమ నాయకుడిని మాట్లాడుకుందాం అని వైకాపా నేతలు పిలిచి పథకం ప్రకారం దాడి చేశారని ఆరోపించారు.



జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతు వైకాపా అధికారంలోకి వచ్చిన నాటినుండి రా ష్ట్రంలో అరాచకం హద్దులు దాటిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలలను ఎండగట్టిన వారిపై దాడులు, అక్రమ కేసులు, అరెస్టులు చేయటం పరిపాటిగా మారిందన్నారు. జిల్లాలోని అన్నీ ఇసుక రీచ్‌లలో అక్రమ రవాణా జరుగుతుందని ,స్వయంగా తామే గతంలో అనేక ఇసుక రీచ్‌లలో అక్రమాలపై పెరాటాలు చేసి జిల్లా ఉన్నతాధికారుల, సంభందింత శాఖ అధికారులకు వితన పత్రం ఇవ్వటం సాక్షాదారాలను చూపించటం కూడా జరిగినా చర్యలు మాత్రం శూన్యమన్నారు. చర్యలు తీసుకోక పోగా పోలీసు అధికారులు అన్యాయాని ఎదిరించి నిలిచిన తమపై అక్రమంగా కేసులు పెట్టేందుకు పూనుకుని తమను ఇబ్బందులకు గురిచేశారన్నారు. తమ అధినేత పవన్‌కళ్యాణ్ ఆశయసాధనలో భాగంగా అన్యాయాలను ఉపేక్షించబోమని, తమ నేతపై దాడి చేసిన వారికి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నలిశెట్టి శ్రీదర్ మాట్లాడుతు పెన్నా పరివాహకం ఇసుక అక్రమ రవాణాకు కేంద్ర బిందువైందన్నారు. చెన్నై, బెంగుళూరు వంటి మహా నగరాల్లో పెన్నానది ఇసుకకు మంచి డిమాండ్ ఉందని, దీనిని ఆసరాగా చేసుకుని వైకాపా నాయకులు హైకోర్టు ఉత్తర్వులు ఉన్నా వాటిని పాటించకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారన్నారు. జిల్లాలోని అప్పారావుపాలెం, కోళ్లగుట్ట రీచ్‌లలో ఇసుక అక్రమ రవాణా జరుగుతేన్న నేపద్యంలో గతంలోనే అనేక ధర్నాందోళణలు చేపట్టామన్నారు. దువ్వూరు రీచ్‌లో అనుమతులులేకపోయినా అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారంతో గామస్తుల సహకారంతో అక్కడకు చేరుకున్న సమయంలో ఆ గ్రామ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో మరో 50మంది వైకాపా నేతలు మద్యం సేవించి తనపై దాడి చేశారని పేర్కొన్నారు. వెంటనే నేరస్థులను శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి సుందర్రామిరెడ్డి, పెన్నా కృష్ణాడెల్లాల కోఆర్డినేటర్ కోల విజయలక్ష్మీ, నాయకులు కారంపూడి కృష్ణారెడ్డి, బొబ్బేపల్లి సురేష్, హరిరెడ్డి, ఏటూరి రవికుమార్, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లాలో నడిరోడ్డుపై కరంట్ స్థంభాలాట..!
### - ప్రాణాలు పోతున్నా స్పందన నామమాత్రమే..
### - ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు.. కరంట్ తీగలు



**(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)** కొన్ని సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పడి ఉంటాయి. ఇలాంటి సమస్యలు అన్నమయ్య జిల్లాలో కోకొల్లలు. దశాబ్దాలుగా సమస్యలున్నా హామీలకే పరిమితమవుతుండడం విచారకరం. వివిధ ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, విపక్షాలు తీవ్రస్థాయిలో స్పందించినా కొన్ని సమస్యల పరిష్కారంలో దశాబ్దాల తరబడి జాప్యం నెలకొంటూనే ఉంటుంది. అన్నమయ్య జిల్లాలో ఈ కోవలో రోడ్డు మధ్యలోనే కరంట్ స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, రోడ్డుకు అతి తక్కువ ఏత్తులోనే కరంట్ తీగలు వ్రేళాడుతూ ప్రమాదకరంగా ఉన్నా ఎవ్వరూ పట్టించుకోరు. దీంతో తాజాగా జిల్లాలోని రాజంపేట పట్టణం నూనెవారిపల్లెలో రక్షణగోడ లేని విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ షాక్ కొట్టి శ్రీనివాసులు అనే పారిశుద్ధ్య కార్మికుడు దుర్మరణం పాలయ్యారు. జెసిబి డోర్ తీసి దిగే సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ నుండి వెలువడిన కరంట్ షాక్‌తో మృతి చెందిన సంఘటన విద్యుత్తు అధికారులపై తీవ్ర విమర్శలతో పాటు అన్ని వర్గాల ప్రజలను స్థానికంగా కలచివేసింది. జిల్లా వ్యాపితంగా అనేక చోట్ల నడిరోడ్డుకు, జనసంచారానికి సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్స్ ఎలాంటి రక్షణ గోడలు లేకుండా ఉన్నాయి. వర్షాలు కురుస్తున్నప్పుడు ఇలాంటి చోట మరింత ప్రమాదకరంగా పరిస్థితులున్నా పట్టించుకోరు. కరంట్ స్థంబాలను, ట్రాన్స్‌ఫార్మర్లను రోడ్డు చివరకు జరపడమో, ప్రమాదకరంగా లేకుండా మార్పు చేయాలన్న అంశంపై అనేక సందర్భాల్లో వివిధ శాఖల అధికారుల మధ్య సమావేశాలు, సమీక్షలు జరిగినా ఫలితం లేదు. దీంతో అనేకచోట్ల ట్రాఫిక్‌కు ఈ కరంట్ స్తంభాలు సమస్యగా మారుతున్నాయి. డివిజన్, మున్సిపల్ కేంద్రాలకు చెందిన పట్టణాల్లో సైతం జనసంచారం అధికంగా ఉన్న చోటే ఇలాంటి పరిస్థితులున్నా ఎవ్వరికీ పట్టడం లేదు. ఇక కరంట్ తీగలైతే రోడ్డుకు 10 అడుగుల ఎత్తులో కూడా వ్రేళాడుతున్నాయి. ఇలాంటి వాటి విషయంలో స్థానికులు చేస్తున్న విజ్ఞప్తులు చెవిటివాని ముందు శంఖం ఊదిన చందంగా మారుతున్నది తప్పితే ఎలాంటి పురోగతి లేదు. రోడ్డు ప్రక్కనే రక్షణ గోడలు లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లు వల్ల ప్రమాదకర పరిస్థితులు ఉంటాయని విద్యుత్తు శాఖకు తెలియంది కాదు. అయినా వారు పట్టించుకోని కారణంగానే ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడుతుండడం విచారకరం. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్స్‌ను, కరంట్ తీగలను, విద్యుత్తు స్థంభాలను రోడ్డు చివరకు జరపడమో షేఫ్టీ ప్లేస్‌లో ఉంచడమో చేయాలన్న ఆలోచన విద్యుత్తు శాఖకు లేదు. ఒకవేళ ఎవడైనా కరంట్ స్థంభాలు విషయం విద్యుత్తు శాఖకు ఫిర్యాదులు చేసినా అవి బుట్ట దాఖలవ్వడం షరామామూలు తంతుగా మారుతున్నట్టు ఆరోపణలున్నాయి. అనేక సందర్భాల్లో కరంట్ స్థంబాలను రోడ్డు చివరకు జరిపేందుకు అవసరమైన అన్ని మెటీరియల్స్ వచ్చినా పూర్తిస్థాయిలో ఈ పనులు ముందుకు సాగని పరిస్థితి ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిని షేఫ్టీ ప్లేస్‌లోకి జరిపేందుకు ఏండ్ల తరబడి సమయం తీసుకుంటుండడంపై సంబంధిత అధికార్లు పలు కారణాలు చెప్పడం షరామామూలు తంతుగా మారుతూ వస్తుంది. ఏది ఏమైనా త్వరితగతిన రోడ్డు మధ్యలోనే ఉన్న కరంట్ స్థంభాలను, రక్షణ గోడలు లేని ట్రాన్స్‌ఫార్మర్స్‌ను, రోడ్డుకి క్రిందుగా వ్రేళాడే కరంట్ తీగల విషయంలో అవసరమైన చర్యలు సంబంధిత అధికార్లు తక్షణం తీసుకోనేందుకు వీలుగా స్పందించాల్సి ఉంది. ఇకపోతే ఇదే రీతిలో టెలీకం స్థంభాలు కూడా జిల్లాలో అనేక చోట్ల రోడ్లను మింగేస్తున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తప్పడం లేదు. సంబంధిత అధికార్లు ఈ విషయంలో కూడా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## రోడ్డు ప్రమాదంలో ఇంటర్ విద్యార్థి దుర్మరణం





**మదనపల్లెక్రైం/బి.కొత్తకోట, నవంబర్ 13 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఇంటర్ విద్యార్థి దుర్మరణం పాలయ్యాడు. ఈ విషాదకర సంఘటన సోమవారం బి.కొత్తకోట మండలంలో జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలిలావున్నాయి. పట్టణంలోని తూర్పు కొత్తపేటకు చెందిన మున్సిపల్ మాజీ ఛైర్మెన్ కొడవలి శివప్రసాద్ రెండవ కుమారుడు కె.నవజీవన్(16) తిరుపతి ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొనదటి సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం స్నేహితులతో కలసి ద్విచక్రవాహనంలో పర్యాటక కేంద్రం హార్సిలీహల్స్‌కు వెళ్ళాడు. కొంతసేపు అక్కడ గడిపిన నవజీవన్ ఇంటికి తిరిగి వస్తుండగా హార్సిలీహిల్స్ గంగోత్రి ఘాట్‌లో వాహనం అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న చెట్టును ఢీకొట్టి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నవజీవన్ తీవ్రంగా గాయపడి అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం అందుకొన్న బి.కొత్తకోట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి ఆరా తీశారు. మృతుడు మదనపల్లె మున్సిపల్ మాజీ ఛైర్మెన్ కొడవలి శివప్రసాద్ కుమారునిగా నిర్ధారణ చేసి ఘటనపై బాధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకొన్న మాజీ ఛైర్మెన్ శివప్రసాద్,ఆయన భార్య మాజీ కౌన్సిలర్ కొడవలి వాణిలు ఆసుపత్రికి చేరుకొని కుమారుడి మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. అలాగే మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రజాసంఘాల నాయకులు పెద్దసంఖ్యలో ఆసుపత్రికి చేరుకొని కంటతడి పెట్టారు. దీంతో ఆసుపత్రి ఆవరణం జనాలతో నిండిపోయింది. నవజీవన్ మృతితనో పండగ పూట బాధిత కుటుంబంలో తీరని విషాదం అలుముకొంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు బి.కొత్తకోట ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

**కొడవలికి పలువురు పరామర్శ : -**

విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యేలు దొమ్మలపాటి రమేష్, షాజహాన్‌బాసా, తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, తెలుగుయుత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, షమీంఅస్లాం, ఇతర పార్టీల నాయకులు ఆసుపత్రికి చేరుకొని శివప్రసాద్‌ను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. నవజీవన్ మృతదేహాన్ని చూసి కంటతడి పెట్టారు.

## లొంగిపోయిన టీడీపీ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి



**ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 13, ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌ఛార్జి డా.జీవీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సోమవారం త్రీటౌన్ పోలీసు స్టేషన్‌లో పోలీసుల ఎదుట లొంగిపోయారు. గత నెల 28వ తేదీన ప్రొద్దుటూరు పట్టణం గాంధీరోడ్డులో టీడీపీ తెలుగు యువత అధ్యక్షుడు భరత్‌కుమార్‌రెడ్డి వైసీపీ కార్యకర్త బెనర్జీల మధ్య జరిగిన ఘర్షణ చివరకు కొడవలితో దాడి చేసేంత వరకు వెళ్లింది. అందరూ చూస్తుండగానే భరత్‌కుమార్‌రెడ్డి టెంకాయలు కొట్టే కొడవలితో బెనర్జీపై దాడి చేయడం ఈ కేసులో మూడో నిందితునిగా కుట్ర దారునిగా ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని పోలీసులు చేర్చడం తెలిసిందే. సంఘటన జరిగిన రోజు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తాను తన స్వగ్రామమైన కోగటం గ్రామంలో ఓ పూజా కార్యక్రమంలో ఉన్నట్లు తనకు దాడికి సంబంధం లేదని తనకు తెలియదని చెప్పారు. కుట్ర పూరితంగా తనపై ఎమ్మెల్యే కేసు పెట్టించారన్నారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, పుత్తా నరసింహారెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకులతో కలిసి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి స్వగృహంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న ప్రొద్దుటూరు ఇన్‌ఛార్జి డీఎస్పీ వంశీధర్‌గౌడ్, సీఐ శ్రీకాంత్, వెంకటరమణ, ఎస్సైలు పెద్దఎత్తున ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఇంటికి వచ్చారు. విలేకరుల సమావేశంలోకి వచ్చిన వీరిని చూసిన టీడీపీ నాయకులు అధికార పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని అరెస్టు చేస్తున్నట్లు డీఎస్పీ తెలపడంతో మొదట ఈ సంఘటనకు కారణమైన బెనర్జీ వ్యవహరించిన తీరు ఓ నర్సును బెనర్జీ బెదిరిస్తున్నట్లు భరత్‌కుమార్‌రెడ్డికి చెప్పడం వల్లే బెనర్జీ భరత్‌కుమార్‌రెడ్డిని తీవ్రంగా దూషించాడని ఇందుకు కారణమైన బెనర్జీ కాల్ లిస్టు తీయాలని ప్రవీణ్‌కుమార్‌ంరెడ్డి ఈఎస్పీని కోరారు. అలాగే తను ఎవరితో మాట్లాడుతున్నది తన కుటుంబ సభ్యులు ఎవరెవరితో మాట్లాడుతున్న విషయాన్ని సెకండ్లలో సహా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి చెబుతున్నారని కాల్‌లిస్టు ఎలా వారు తీస్తున్నారు. వారిపై కూడా విచారణ చేసి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అరెస్టు చేసిన ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని పోలీసు జీపు ఎక్కిస్తుండగా తానే పోలీసు స్టేషన్‌కు వచ్చి లొంగిపోతానని టీడీపీ నాయకులతో కలిసి పోలీసు స్టేషన్‌కు ర్యాలీగా వెళ్లారు. అనంతరం ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు వైద్య పరీక్షలు నిమిత్తం ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి జడ్జీ ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

## శివాలయంలో దీపావళి నోములు



**రామసముద్రం, నవంబర్ 13 ప్రభాతవార్త :** మండలంలోని బజారువీధిలో వెలిసిన శ్రీవాలీశ్వర స్వామి ఆలయంలో దిగువపేటలోని చంద్రశేఖర్‌స్వామి ఆలయం, చెంబకూరు కాశీశ్వరస్వామి, మూగవాడిలోని పుండరీశ్వరాలయం బలసముద్రంలో వాలీశ్వరస్వామి ఆలయంలో దీపావళి నోములు ఘనంగా నిర్వహించారు. భక్తులకు పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**కడప ఎడ్యుకేషన్, నవంబరు 13, ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కడప శాసనసభ్యులు మరకియు ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషాను ఆపస్ నాయకులు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న విద్యారంగ మరియు ఉపాధ్యాయ సమస్యలను రాష్ట్ర శాసనసభ్యులు ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్‌కు ప్రత్యామ్నాయం జీపీఎస్ కాదని ఓపీఎస్ మాత్రమేనని అలాగే ఉపాధ్యాయులకు పెనుభారంగా మారిన 117 జీవోను రద్దు చేసి 53 జీవోను కొనసాగించాల్సిందిగా అలాగే చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీ డీఏ, ఏపీజీఎల్ఐ, ప్రావిడెంట్ ఫండ్, సంపాదిత సెలవులు తదితర వాటికి సంబంధించి ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా వారు ఉప ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, రాష్ట్ర బాధ్యులు వెంకటరామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాసులు, జిల్లా మీడియా ఇన్‌ఛార్జి బాలకృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన శివాలయం

**పీలేరు, నవంబరు 13 ప్రభాతవార్త:** స్థానిక పట్టణంలోని శివాలయం వీధిలో వెలసిన శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో దీపావళి పండుగ మరియు అమావాస్య నోములు నోచుకొనుటకు భక్తులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు. వేకువజాము నుంచే ఆలయం భక్తులతో కిక్కిరిసింది. శివుని పవిత్రమైనరోజు సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో వేకువజాము నుంచే ఆలయంవద్ద కిక్కిరిసిపోయారు. ఆలయ అర్చకులు కుమారస్వామి బందం మరియు కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూజలు నిర్వహించేందుకు సదుపాయాలు కల్పించారు. అనంతరం అర్చకులు కుమారస్వామి శివయ్యస్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం గౌరీవ్రత నోములు కథ చదివి వినిపించి అనంతరం వారిచే నోములు నోయించారు. భక్తులు గౌరీదేవి వ్రతం కథ విని నోములు నోచుకుని అనంతరం దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఉలిక్కిపడ్డ కడప నగరం

## కడపలో వ్యక్తి దారుణ హత్య
### - ఎల్ఐసీ కార్యాలయ ఆవరణలో ఘటన, - వివాహేతర సంబంధమే కారణం





**కడప క్రైం, నవంబరు 13, ప్రభాతవార్త:** కడప నగరంలోని వన్‌టౌన్ పరిధిలోని ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయ సముదాయంలో ఈనెల 12న దారుణ హత్య జరిగింది. కార్యాలయ సముదాయంలోని ఓ గదిలో ఉదయం 9-10 గంటల మధ్యలో చిట్వేలి భవానీశంకర్(30) అనే వ్యక్తి దారుణంగా హత్యకు గురయ్యాడు. సంఘటనా స్థలంలోనే రక్తపు మడుగులో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. కడప నగరంలోని నిరంజనగర్‌లో చిట్వేలి భవానీ శంకర్ తన భార్య బాబావి, కుమార్తెలతో కలిసి జీవనం సాగించేవాడు. భవానీ శంకర్ 14డివిజన్ వాలంటీర్‌గా, అతని భార్య 13వ డివిజన్ వాలంటీరు. మరో వైపు భవానీ శంకర్ ఎల్ఐసీ డివిజన్ కార్యాలయంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎల్ఐసీ గదిలో ఎల్ఐసీ వారి ఈడీఎంఎస్ డిజిటలైజేషన్ విభాగంలో టీం లీడరుగా ఉన్న అతని స్నేహితుడు ఈ కేసులో ప్రధాన నిందితుడు అయిన జి.మల్లికార్జున వద్ద పార్ట్‌టైం జాబ్ చేసేవాడు. అంతేకాకుండా ఈ విభాగంలో గతంలో భవానీ శంకర్ బాబావి కూడా పని చేసేది. ప్రస్తుతం మల్లికార్జున వద్ద వద్ద భవానీ శంకర్‌తో పాటు శైలజ, మరియు ఈ కేసులో 2వ నిందితుడైన రంజిత్‌కుమార్ పనిచేస్తున్నారు. మల్లికార్జునకు కలసపాడుకు చెందిన తన అక్క కుమార్తె శైలజతో 12 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమార్తె.

**వివాహేతర సంబంధమే ఈ హత్యకు ప్రధాన కారణం**

భవానీ శంకర్‌ను అతని స్నేహితుడు మల్లికార్జున, మరో వ్యక్తి వల్లూరు మండలం పాపాగ్నినగర్‌కు చెందిన రంజిత్‌కుమార్ అనే ఆటో డ్రైవరుతో కలిసి దారుణంగా హత్య చేశాడని పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంఇ. ఈ హత్యకు వివాహేతర సంబంధమే కారణమని తెలుస్తోంది. భవానీ శంకర్ మల్లికార్జున భార్య శైలజతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నాడని మల్లికార్జున తెలుసుకున్నాడు. ఈనెల 11వ తేదీ రాత్రి తన భార్య శైలజతో ఈ విషయమై గొడవపడ్డాడు. ఈనెల 12న ఉదయం 7.30 గంటల సమయంలో తన భార్య శైలజతో భవానీ శంకర్‌ను చంపిన తరువాత ఇంట్లోకి అడుగు పెడతానని శబధం చేసి వెళ్లినట్లు సమాచారం. పథకం ప్రకారం భవానీ శంకర్‌ను హత్య చేయాలని రంజిత్‌కుమార్‌తో కలిసి ఆటోలో సీకె దిన్నెకు వెళ్లినట్లు తెలుస్తోంది. అక్కడి నుంచి వైవీ స్ట్రీట్ వెళ్లి కత్తి కొనుగోలు చేసినట్లు సమాచారం. ఎల్ఐసీ కార్యాలయం సముదాయంలోని తన కార్యాలయానికి వచ్చి భవానీ శంకర్‌కు ఫోన్ చేసి అత్యవసరంగా ఆఫీసుకు రావాలని కోరాడు. అతను ఆఫీసుకు రాగానే కత్తితో మెడపై దారుణంగా నరికి హతమార్చాడు. తీవ్ర రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న తరునంలో మెడ, చాతి, వీపు భాగాల్లో నరికి చంపాడు. భవానీ శంకర్ రక్తపుమడుగులో కొట్టుమిట్టాడుతుండడంతో మల్లికార్జున, అతని స్నేహితుడు పరారయ్యారు. సమాచారం తెలుసుకున్న మృతుని భార్య అతని తమ్ముడితో కలిసి మృతదేహం వద్దకు చేరుకొని బోరున విలపించారు.

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ**

హత్య జరిగిన సంఘటనా స్థలాన్ని కడప డీఎస్పీ ఎస్ఎండీ షరీఫ్ వన్‌టౌన్ సీఐ ఎస్.వీ నాగరాజులు అక్కడికి చేరుకొని హత్య జరిగిన తీరు పరిశీలించారు. మృతుని భార్య బాబావి అతని స్నేహితులతో పాటు బంధువులతో హత్య జరిగిన కారణాలను ఆరా తీశారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. అదే రోజు సాయంత్రం తమ కుటుంబ సభ్యులకు అప్పగించారు. నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తోంది.

## చిన్నచౌకులో యువకుడు దారుణ హత్య
### - భవానీ శంకర్ హత్య మరువకముందే 13 గంటలకే మరో హత్య
### - కారులో మృతదేహాన్ని చిన్నచౌకు పోలీసు స్టేషన్ వద్ద ఉంచి పరారైన నిందితుడు
### - కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న చిన్నచౌకు సీఐ నరసింహారెడ్డి





**కడప క్రైం, నవంబరు 13, ప్రభాతవార్త:** కడప నగరంలో 13 గంటల వ్యవధిలో 2 దారుణ హత్యలు చోటు చేసుకున్నాయి. స్థానిక ఎల్ఐసీ కార్యాలయ సముదాయంలో భవానీ శంకర్ అనే వాలంటీర్‌ను అతని స్నేహితుడు మల్లికార్జున హత్య చేసిన ఘటన మరువక ముందే అప్పుగా ఇచ్చిన డబ్బును అడిగినందుకు కిరణ్‌కుమార్ అనే యువకుడిని మహేంద్ర అనే యువకుడు దారుణంగా హత్య చేసిన ఘటన చిన్నచౌకు పీఎస్ పరిధిలోని వై.జంక్షన్ వద్ద చోటు చేసుకుంది. ఈ హత్యకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. చిన్నచౌకు పరిధిలోని వై.జంక్షన్ నుంచి కేశవరెడ్డి స్కూలు మధ్యలో ఉన్న టీ స్టాల్ వద్ద ఈనెల 12వ తేదీ 9.30 గంటల సమయంలో పి.సాయికిరణ్(25) అనే యువకుడిని పక్కీరుపల్లెకు సమీపంలోని శ్రీనివాసనగర్‌కు చెందిన మహేంద్ర అనే వ్యక్తి కత్తితో కడుపులో పొడిచి దారుణంగా హత్య చేశాడు. ఈ సంఘటన జరిగిన వెంటనే మహేంద్ర తన కారులో సాయికిరణ్‌ను స్థానికుల సహకారంతో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అయితే అప్పటికే సాయికిరణ్ మృతి చెందినట్లు డాక్టర్లు తెలపడంతో కారులో మృతదేహాన్ని చిన్నచౌకు పీఎస్ పరిధిలో వదిలి పరారయ్యాడు. చిన్నచౌకు సీఐ నరసింహారెడ్డి, స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఒంటిమిట్ట మండలం మంటపంపల్లెకు చెందిన ఎసాయికిరణ్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ ఇటీవల మానేశాడు. ఈ నేపథ్యంలో తన ఇంటి నుంచి కడప నగరంలోని ఓ ప్రైవేటు షోరూంలో పనిచేసేవాడు. రాత్రి సమయంలో తిరిగి ఇంటికి వెళ్లేవాడు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో చిన్నచౌకు పాత బైనపాస్‌లో ఉన్న ఓ టీస్టాల్ వద్ద సాయికిరణ్‌కు మహేంద్ర అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. 3 నెలల కిందట సాయికిరణ్ నుంచి మహేంద్ర రూ.50వేలు అప్పుగా తీసుకున్నాడు. అప్పు తీసుకునేటప్పుడు రెండు నెలల్లో ఇస్తానని చెప్పి తరువాత ఇవ్వకపోవడంతో సాయికిరణ్ మహేంద్రల మధ్య ఆదివారం మధ్యాహ్నం గొడవ జరిగింది. అయితే మళ్లీ రాత్రి 9 గంటల సమయంలో టీ స్టాల్ వద్ద కలుసుకున్నారు. తన డబ్బుల విషయమై సాయికిరణ్ అడగగా మహేంద్ర కత్తితో పొడిచాడు. స్థానికుల సహకారంతో ఆసుపత్రికి వెళ్లే లోపు చనిపోవడంతో కారులో చిన్నచౌకు పీఎస్ పరిధిలో కారుతో పాటు మృతదేహాన్ని వదిలి పరారయ్యాడు. గమనించిన పోలీసులు మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించారు. మృతుని బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ హత్య కేవలం డబ్బుల లావాదేవీలతో జరిగిందని నిందితుని కోసం గాలిస్తున్నామని ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. కడప నగరంలో కేవలం 13 గంటల వ్యవధిలో 2 హత్యలు చోటు చేసుకోవడంతో కడప నగర ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఎల్ఐసీ కార్యాలయ సమీపంలో భవానీ శంకర్ హత్య మరువక ముందే వై.జంక్షన్ వద్ద ఒంటిమిట్టకు చెందిన సాయికిరణ్ హత్య చేయడంతో ఒక్క సారిగా ప్రజలు భయాందోళనకు గురయ్యారు. దీపావళి పండగ కావడంతో ప్రజలు టపాసులు పేల్చుకుంటూ సంతోషంగా ఉన్న సమయంలో ఒక్క సారిగా ఇలాంటి హత్యలు జరగడంతో కొంత నగర ప్రజలు భయాందోళనకు గురికావడంతో పాటు అసంతృప్తికి లోనయ్యారు. పోలీసుల పనితీరుపై స్థానిక ప్రజలు కొంత అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఎల్ఐసీ కార్యాలయంలో జరిగిన హత్య మరువక ముందే మరో హత్య జరగడంపై ప్రజలు కొంత పెదవి విరుస్తున్నారు. మొదటి హత్య జరిగినప్పటి నుంచి పోలీసులు ఆకతాయిలకు చెడు నడత కలవారిని గుర్తించి అటువంటి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి ఉంటే మరో హత్య జరిగి ఉండేదా అని హత్య జరిగిన సంఘటనా స్థలంలో చర్చించుకోవడం గమనార్హం. పోలీసుల పనితీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

## డాక్టర్ అనే పదం వాడే అర్హత ఆర్ఎంపీలకు ఎక్కడిది



**తంబళ్లపల్లె, నవంబరు 13, ప్రభాతవార్త:** మారుమూల ప్రాంతాల్లో ఆర్ఎంపీ (రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీసనర్) మరియు పీఎంపీ (ప్రైవేటు మెడికల్ ప్రాక్టీసనర్)లు తమ పేరు ముందు డాక్టర్ అనే పదం వాడే అర్హత వారికి లేదని ఒక వేళ వాడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తంబళ్లపల్లె సీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపీ మెడికల్ కౌన్సెల్ యాక్ట్ సెక్షన్ 27 ప్రకారం ఎలాంటి మెడికల్ డిగ్రీ లేకుండా అల్లోపతి మెడిసిన్స్ రోగులకు రాసే హక్కు వారికి లేదని వారు ఎలాంటి వైద్యం చేయరాదని దీన్ని ఉల్లంఘిస్తే ఏపీ మెడికల్ యాక్ట్ సెక్షన్ 22 ప్రకారం వారిపై క్రిమినల్ కేసులు పెట్టవచ్చని తెలిపారు. ఆర్ఎంపీ, పీఎంపీలు ప్రిస్క్రిప్షన్ రాసినా మందులు అమ్మినా వారిపై ఔషధ నియంత్రణ శాఖ చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ విషయమై ఎంసీఐ రిజిస్ట్రార్ మరియు జిల్లా వైద్యాధికారుల నుంచి ఆదేశాలు అందాయని తెలిపారు. వారి ఆదేశాల మేరకు సీహెచ్‌సీ పరిధిలో ఆర్ఎంపీ, పీఎంపీలు నిర్వహించే వైద్యశాలల నిర్వహణపై కూలంకశంగా సర్వే నిర్వహించి నివేదికలను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు.

## మల్లయ్యకొండలో మహిళలు కేదారేశ్వరి నోములు



**తంబళ్లపల్లె, నవంబరు 13, ప్రభాతవార్త:** తంబళ్లపల్లె మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్యకొండ శివాలయంలో మొదటి కార్తీక సోమవారం సందర్భంగా మహిళలు కేదారేశ్వరి దేవికి నోములు నోచుకున్నారు. ఉదయం మల్లయ్యకొండకు కార్తీక సోమవారం సందర్భంగా భక్తులు పోటెత్తి తమ ముక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మల్లయ్యకొండ శివనామ స్మరణతో మారుమోగింది. అదే విధంగా గౌరీ మాత ఆలయం, వెలుగు మల్లమ్మ ఆలయాలలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు కొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, ఈవో రమణ ఆధ్వర్యంలో తాగునీరు, భోజన వసతి ఏర్పాటు చేశారు. మదనపల్లి 1వ డిపో మేనేజర్ మల్లయ్యకొండ భక్తుల సౌకర్యార్థం మూడు బస్సులతో ప్రయాణికులను తరలించడం విశేషం.

## మదనపల్లెలో పెరిగిన టమోటా ధరలు
## కిలో టమోటా రూ 36



**మదనపల్లె, నవంబర్ 13 ప్రభాతవార్త :** మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డులో టమోటా ధరలు గత నాలుగు రోజులుగా పెరిగాయి. సోమవారం మార్కెట్‌యార్డులో ఒకటవ రకం టమోటా కిలో రూ.36లు ధర పలికింది. రెండవరకం కిలో రూ.26లు ధర పలికింది. ఇన్నాళ్ళు ధరలు లేక నష్టాలు చవిచూసిన రైతాంగానికి గత వారం రోజులుగా ధరలు పెరగడంతో రైతులు కాస్త ఊరట చెందుతున్నారు. భయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ ఉండడం వల్లే ధరలు పెరిగాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. మార్కెట్‌యార్డుకు సాధారణంగా టమోటాలు 500నుంచి 600 మెట్రిల్ టన్నుల వరకు వచ్చేవి. అలాంటివి ప్రస్తుతం మార్కెట్‌కు 173మెట్రిక్ టన్నులు మాత్రమే రావడం వల్ల టమోటాకు డిమాండ్ వచ్చిందంటూ పలువురు చెబుతున్నారు. ఇంకా ధరలు పెరిగే అవకాశం ఉందని వ్యాపారస్తులు చెబుతున్నారు. టమోటా మార్కెట్‌యార్డు వ్యాపారా లావాదేవీలకు రాష్ట్రంలోనే పేరు పొందింది. ఇక్కడ నుంచి టమోటాలు తమిళనాడు, ఒడిస్సా, కర్నాటక, తెలంగాణ, మహారాష్ట్రలతో పాటు ప్రధాన నగరాలకు ఎగుమతి అవుతాయి. మదనపల్లె రెవెన్యూ డివిజన్‌లో రైతులు టమోటాను జీవనాధారపంటగా సాగు చేస్తారు.

## ఆదరణ కేంద్రంలో డిఎస్పీ కుటుంబ సభ్యుల దీపావళి సంబరాలు

**బిట్రగుంట, నవంబరు 13 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో కావలి డిఎస్పీ వెంకట రమణ కుటుంబ సభ్యులతో కలిసి అనాథల మధ్య దీపావళి సంబరాలలో పాల్గొన్నారు. అనాథలకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేసి బాణాసంచా కాల్చి ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ వెంకట రమణ మాట్లాడుతూ ఆదరణ కేంద్రంలో అనాథల మధ్య దీపావళి పర్వదినాన్ని జరుపుకున్నందుకు చాలా సంతోషంగా వుందని, ఆదరణ కేంద్ర నిర్వాహకులు సింహాద్రిరావు దంపతులు ఎంతో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. తనవంతు సహాయం కూడా ఆదరణ కేంద్రానికి ఎల్లప్పుడు వుంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆయన వెంట బిట్రగుంట ఎస్ఐ శేఖర్‌బాబు, ఆదరణ కేంద్ర నిర్వాహకులు కట్టేపల్లి భవానీ, శ్రావణ్‌కుమార్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో బుచ్చి సిఐ రామారావు మృతి



**బుచ్చి నవంబర్ 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం సిఐ రామారావు గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పి తిరుమలేశ్వర్‌రెడ్డి ఆయన పార్థివదేహాన్ని సందర్శించారు.సిఐ రామారావు కొన్ని నెలల క్రితమే బుచ్చిరెడ్డిపాళెం సిఐగా బాధ్యతలు స్వీకరించారు.రామారావు స్వగ్రామం గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మన్నవ గ్రామం ,ఆయనకు ఇద్దరు కుమార్తెలు,కుమారుడు ఉన్నారు. ఆయన సివిల్ ఎస్ఐగా,ఆర్ఎస్‌గా పనిచేసి అంచెలంచలుగా ఎదిగి విధి నిర్వహణలో మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయన మృతి పట్ల బుచ్చి రెడ్డిపాళెం సర్కిల్ పోలీస్ సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తు వారి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నారు.ఆయన అంత్యక్రియలు స్వగ్రామంలో నిర్వహించారు.

## అవినీతి పునాదులపై నిర్మించిన జగనన్న కాలనీ కూలిపోక ఏమౌతుంది



**కావలి, నవంబరు 13 ప్రభాతవార్త** అవినీతి పునాదులపై నిర్మించిన జగనన్న కాలనీ కూలిపోక నిలబడుతుందా అంటూ ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక నేతలు ప్రశ్నించారు. జగనన్న ఇళ్ళ అవినీతిపై విజిలెన్స్ విచారణ చేపట్టి హౌసింగ్ అధికారుల్ని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు(కాంగ్రెస్), వేదిక కన్వీనర్ కరవది భాస్కర్( సిపిఐయంయల్ న్యూడెమోక్రసీ నేత), పసుపులేటి పెంచలయ్య (సిపియం), జ్యోతిబాబురావు (టిడిపి), కె.నాగరాజు, బలిజేపల్లి వెంకటేశ్వర్లు (సిపిఐ), పొబ్బా సాయి విఠల్ (జనసేన)లు పాల్గొని మాట్లాడారు. చిరు జల్లులకే కూలిపోతున్న జగనన్న ఇళ్ల అవినీతిపై విచారణ జరిపించాలన్నారు. స్థల సేకరణ పేరిట ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి తన బినామీల చేత భూమిని తక్కువగా కొనుగోలు చేసి ప్రభుత్వానికి భూమి విలువ పెంచి భారీగా అమ్మారన్నారు.ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారన్నారు. అవినీతి విలయతాండవం చేసిందన్నారు. లబ్దిదారుల ఎంపికలో అవినీతి జరిగిందన్నారు. తన మనుషులకే కాంట్రాక్టులు ఇచ్చారన్నారు. ఇళ్లకు క్యూరింగ్ పేరుతో ప్రైవేట్ ట్యాంకర్లకు బిల్లులు చేసుకొని అవినీతికి పాల్పడ్డారన్నారు.నాసిరకం నీటి పైపులు వేశారన్నారు. ఇసుక, సిమెంటు, రాయిలో కూడా అవినీతి చోటుచేసుకుందన్నారు. ఇన్ని రకాల అవినీతితో నిర్మించిన జగనన్న ఇళ్లు లబ్దిదారుల పాలిట శాపాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న నాసిరకపు నిర్మాణాల్ని వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఇళ్ళ నిర్మాణానికి కేటాయిస్తున్న నిధులు సరిపోవన్నారు. లబ్దిదారులకు రెండు సెంట్ల నివేశన స్థలం, కట్టుబడికి ఇంటికి 5 లక్షలు కేటాయించాలన్నారు. ఈ చిరు జల్లులకు ఒక ఇల్లు పడిపోయినంత మాత్రాన రాద్ధాంతం చేయడమేమిటని ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి చెప్పడం దుర్మార్గమన్నారు. వైసిపి నేతలు ఈ ఇళ్లలో కనీసం వారం రోజుల పాటు నివసించే దమ్ము వుందా అంటూ సవాల్ చేశారు. జగనన్న ఇళ్ల నిర్మాణంలో అంతులేని అవినీతి చోటుచేసుకుందన్నారు. ఈ ఇళ్లు పేదలకు కాదని ఎమ్మెల్యే, అధికారులు, కాంట్రాక్టర్లు జేబులు నింపుకోవడానికే నిర్మించారన్నారు. టిడ్కో ఇళ్లను ఎగతాళి చేసిన ఈ వైసిపి నేతలు చిరుజల్లులకే కూలిపోతున్న జగనన్న ఇళ్లకు సంబంధించి అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు అవినీతికి పాల్పడటం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. జగనన్న ఇళ్లు నివాసానికి ఉపయోగపడని ఇళ్లుగా వారు అభివర్ణించారు. పేదల ఇళ్ల నిర్మాణం పేరుతో పెద్దలు దోచుకుతింటున్నారన్నారు. జగనన్న ఇళ్ళ అవినీతి నిర్మాణాల పోరాటంలో లబ్దిదారులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దమ్ము దరాబాబు, కె.నాగరాజు, నారాయణ, సునీల్, వేణు, అజాం, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## సంగం గ్రంధాలయలో ఈనెల 14 నుండి వారోత్సవాలు

**సంగం నవంబర్ 13 ప్రభాతవార్త** సంగం శాఖా గ్రంధాలయంలో ఈనెల 14 నుండి 20 వ తేది వరకు 56 వ జాతీయ గ్రందాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు లైబ్రరియన్ కె రవీంద్రనాద్‌రెడ్డి తెలిపారు. బాలలదినోత్సవం సందర్భంగా గ్రంధాలయ వారోత్సవాలు ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 15 వ తేది పుస్తకప్రదర్శన,16 వ తేది గ్రంధాలయ ఉద్యమంలో పాల్గోన్న ప్రముఖలను గురించి స్మరించుకొనబడును, 17 వ తేది కవి సమ్మేళనం, సెమినార్, 18 వ తేది పాఠశాల విద్యార్ధిని విద్యార్ధులకు చిత్రలేఖనం వ్యాసరచన పోటీలు,చిత్రలేఖనం,వకృత్వపోటీలు,19 వ తేది మహిళా దినోత్సవం,20 వ తేది డిజిటల్ గ్రంధాలయాలపై విద్యార్ధులకు అవగాహన, గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం,విజేతలకు బహుమతి ప్రధానం జరుగుతుందని చెప్పారు.

## టిడిపి నేత మహేష్‌నాయుడు తల్లి మృతికి మాలేపాటి నివాళులు



**కావలి, నవంబరు 13 ప్రభాతవార్త** కావలి పట్టణం 26వ వార్డు తెలుగుదేశం పార్టీ నేత వల్లూరు మహేష్ నాయుడు తల్లి మృతదేహాన్ని సోమవారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు సందర్శించారు. నివాళులర్పించారు. మృతదేహంపై పూలమాల వుంచారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాలేపాటి వెంట టిడిపి నేతలు మన్నవ రవి చంద్ర, వట్టిగుంట రమేష్, చెన్నకేశవులు, పులివర్తి రాజా, పులివర్తి రవీంద్ర, స్వర్ణ మహేష్ పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు



**కావలి, నవంబరు 13 ప్రభాతవార్త** కావలి జవహర్ భారతి యంయం హాలులో డాక్టర్ రామ్‌సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ డిఆర్ విశ్వోదయ బాలల దినోత్సవ సాంస్కృతిక పోటీలు అందరిని ఆకట్టుకున్నాయి. చిన్నారుల శాస్త్రీయ, జానపద నృత్యాలు అందరి ప్రశంసలు అందుకున్నాయి. విద్యార్థులు ప్రతిభను చాటిచెప్పారు. వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొని శాస్త్రీయ, జానపద నృత్యాలు వేశారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ విద్యాసంస్థల రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, ఆర్గనైజర్ జ్యోతిశ్రీల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా సూరిశెట్టి రామచంద్రయ్య, నల్లూరు లక్ష్మిప్రశాంతి, అరుణలు వ్యవహరించారు.

## సేవలలో వరికుంటపాడు సొసైటి ముందజ



**వరికుంటపాడు,నవంబర్ 13,ప్రభాతవార్త** : వరికుంటపాడు సొసైటి రైతులకు విశిష్ట సేవలందిస్తూ ,ప్రజల నుండి,ప్రజా ప్రతినిధుల నుండి ప్రశంసలు పొందుతున్నారు.వరికుంటపాడు సొసైటి రైతులకు అవసరమైన ఎరువులను,రుణాలను అందించడమే కాకుండా రుణాల వసూళ్ళ లోను అత్యుత్తమ సేవలందిస్తూ ఉదయగిరి నియోజకవర్గంలోనే ప్రధమ స్థానంలో నిలిచారు.రైతులకు నాణ్యమైన ఎరువులు అందించడంలో సొసైటి చైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు చూపిన చోరవ తో ప్రముఖ ఎరువుల కంపెనీ అయిన ఇఫ్కో కంపెనీ సొసైటి కి అవార్డు అందించింది.అందులో భాగంగా 43 ఇంచుల సాంసంగ్ కంపెనీ ఎల్ఈడి టివి,ఆరు కుర్చీలను బహుమతిగా అందించారు.ఈ సందర్భంగా సోమవారం సొసైటి కార్యాలయంలో చైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు,సిఈఓ రత్తయ్య లను మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్,వైకాపా మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు,పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు,మండల జెసిఎస్ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్లు రెడ్డి లు అభినందించారు.ఈ కార్యక్రమములో సొసైటి డైరెక్టర్ లు జక్కం శ్రీనివాసులు రెడ్డి,జంపాల హైమారావు తదితరులు పాల్గోన్నారు.

## మాజీ ఎఎంసి డైరెక్టర్ దాసరి ఓబయ్య కు మాతృవియోగం



**వరికుంటపాడు,నవంబర్ 13,ప్రభాతవార్త** : మండల వైకాపా సీనియర్ నాయకులు, తోటలచెరువుపల్లి గ్రామ నాయకుడు,ఉదయగిరి మార్కెట్ కమీటి మాజీ డైరెక్టర్ దాసరి ఎర్రా ఓబయ్య తల్లి దాసరి లక్ష్మమ్మ సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీ అహ్మద్ ,సొసైటి చైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు ,వైకాపా మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు,తోటల చెరువుపల్లి గ్రామ సర్పంచ్ పేర్ణంపాటి పెద్దమౌలాలి,చెన్నంపలి సర్పంచ్ ప్రభాకర్,నేతలు బొల్లా మురళి,గుర్రం వెంకటేశ్వర్లు,చిందే నవీన్,చెనికల ఆవులయ్య,తాతపూడి మోహన్, జైపాల్ తదితర నాయకులు ఓబయ్య స్వగ్రామమైన తోటలచెరువుపల్లి లోని గృహానికి వెళ్ళి మృతదేహాన్ని సందర్శించి,పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అలాగే ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఎర్రా ఓబయ్య కు ఫోన్ చేసి పరామర్శించారు.ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ధైర్యంగా ఉండాలనీ సూచించారు.

## అనూప్‌రెడ్డి చొరవ స్ఫూర్తిదాయకం



**కోవూరు, నవంబరు 13 ప్రభాతవార్త** : సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు దీపావళి పర్వదినం సందర్భంగా వారందరూ ఈ పండుగను ఉత్సాహంగా చేసుకునేందుకు కోవూరు పంచాయతీ వార్డు సభ్యులు అత్తిపల్లి అనూప్‌రెడ్డి 15 వేలు విలువ చేసే టపాసులను అందజేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ బీసీ వసతి గృహాల్లో చదువుతున్న 400 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఈ పండుగ సందర్భంగా వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పర్వదినం సందర్భంగా ఇంటికి వెళ్లకుండా వసతి గృహంలోనే విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. విద్యార్థులు కూడా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కూడా ఇటు ప్రభుత్వ పాఠశాలలోనూ, అటు సంక్షేమ వసతి గృహాల్లోనూ వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రస్తుత ప్రభుత్వ పాఠశాలలు నాడు-నేడు ద్వారా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారులు వెంకట్రావు, పద్మ, సుప్రజ, నాగభూషణమ్మ, జ్యోతిరాణి, సంపత్‌లు ప్రసంగించారు. ఈ సందర్భంగా సంక్షేమాధికారులు దాత అనూప్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కోవూరు సీఐను కలిసిన పలువురు వ్యాపారస్తులు



**కోవూరు, నవంబరు 13 ప్రభాతవార్త** : కోవూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డి. వెంకటేశ్వరరావును కోవూరు వ్యాపారం నిర్వహిస్తున్న రామ్‌దేవ్ ట్రేడర్స్ తదితర వ్యాపార సంస్థల అధినేతలు సోమవారం కోవూరు సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై రంగనాథ్ గౌడ్‌లను కలిసి శాలువా, స్వీట్లు, బొకేతో సత్కరించి సన్మానం చేశారు. ఈ దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రామ్‌దేవ్ ట్రేడర్స్ అధినేత అశోక్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖేష్ కుమార్ లక్ష్మణ్, రమేష్‌కుమార్, ఉత్తమ్‌పూరి, నారాయణ్‌లాల్, కె. రమేష్‌కుమార్, తదితరులు ఉన్నారు.

## కార్తీక మాస సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు

**కోవూరు, నవంబరు 13 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ పార్వతి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక ఏర్పాటు చేశారు. ప్రధానంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. మంగళవారం నుంచి కార్తీకమాసం ప్రారంభం దృష్ట్యా ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ చైర్మన్ బి. సురేష్ తెలిపారు.

## ముస్లిం స్మశాన వాటికకు రూ. 5 లక్షలు మంజూరు



**కోవూరు, నవంబరు 13 ప్రభాతవార్త** : కోవూరు మండలం పాటూరు గ్రామ పంచాయతీ కామాక్షమ్మ కాలనీలో ఉన్న ముస్లిం స్మశాన వాటిక గత సంవత్సరాలుగా ప్రహరీ లేక ఆక్రమణకు గురవుతున్న విషయాన్ని గ్రామంలోని ముస్లిం సోదరులు కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఈ మేరకు ఆయన స్పందించి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆయన నిధుల నుంచి స్మశాన వాటిక అభివృద్ధికి రూ. 5 లక్షలు నిధులు మంజూరు చేయించారు. ఈ మేరకు మంజూరు పత్రాన్ని పాటూరు వైసీపీ నేత, ఎంపీటీసీ సభ్యుడు విజయసేనారెడ్డి ఆ మంజూరు పత్రాలను ముస్లిం సోదరులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు సుబ్బరాయుడు, సుధాకర్‌రెడ్డి, శివయ్య, తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ , మాజీ సీడీసీ చైర్మన్ చొరవ- పూడిన గుంతలు



**కోవూరు, నవంబరు 13 ప్రభాతవార్త** : కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో ప్రధాన రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా గుంతలమయమై ప్రజలు ప్రయాణించేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను స్వయంగా పరిశీలించిన గ్రామస్తులు, గ్రామ సర్పంచ్ శ్రీవాణి మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే వారు స్పందించి తమ సొంత నిధులతో గ్రావెల్, కంకర తోలించి గుంతలను పూడ్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. ఇందుకు గ్రామస్తులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సేవాదళ్ అధ్యక్షుడు మల్లికార్జున, ఉపసర్పంచ్ సీహెచ్ వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్ రాజా, పార్టీ నాయకులు శ్రీనివాసులు, తిరుపతిరెడ్డి, జానా గౌడ్, తదితరులు ఉన్నారు.

## మెరిట్ విద్యార్ధికి ల్యాప్‌టాప్ బహూకరణ



**నెల్లూరు,నవంబరు13 ప్రభాతవార్త-విద్య** స్దానిక వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ బిటెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న మెరిట్ విద్యార్ధి ఉచ్చి ఈశ్వర్‌కుమార్ కి సరయుహీరో అదినేత, అప్పల సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్స్ అప్పల రాజ్‌కుమార్, అప్పల దిలీప్‌చక్రవర్తులు ల్యాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎంతో కష్టపడి చదివే ఈశ్వర్ ఆర్ధిక ఇబ్బందులతో ల్యాప్‌టాప్ లేక అవస్థలు పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. తమకు ఈ విషియం తెలిసిన వెంటనే బాగా చదివే విద్యార్ధిని మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో నూతన ల్యాప్‌టాప్‌ను తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసి విద్యార్ధికి అందించటం జరిగిందన్నారు. గతంలో తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు, చేపట్టడం జరిగిందని, రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఇండివర్, మాన్వార్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## అనాదలకు దుప్పట్లు పంపిణీ



**ఉదయగిరి,నవంబర్13,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని మధర్‌తెరిస్సా అనాద ఆశ్రమంలో పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వహకురాలు జయసుధ మాట్లాడుతూ కావలికి చెందిన టీమ్ సేవర్ సంస్థ వారు ఆ అనాధాశ్రమానికి దుప్పట్లను వితరణగా ఇచ్చారని తెలిపారు.స్ధానిక ఎస్టీ కాలనీలో ఉంటున్న కుటుంబాలకు చలికాలం కావడం వలన ఉపయోగకరంగా ఉండేందుకు దుప్పట్లను అందజేశామని తెలిపారు.అదే విధంగా రాబోయే రోజుల్లో కూడా చాలామంది ఆశ్రమానికి తగిన సహాయం చేస్తామని హామీ ఇచ్చారని,ఆశ్రమంలో దాదాపు 30మంది వరకు అనాధలు ఉన్నారని ఎవరైన తమకు తోచిన సహాయం నిర్వహణతో తమవంతు కృషిగా అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత టీచర్ అశోక్‌కుమార్,స్ధానిక చర్చ్ పాస్టర్,ఆయన సతీమణి పాల్గొన్నారు.

## ఉత్తమ రాష్ట్ర విద్యార్ధిగా ఉదయగిరి ఖాజాఆవేజ్



**ఉదయగిరి,నవంబర్13,ప్రభాతవార్త** జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలానా అబ్దుల్ కలాం అజాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయులు,ఉత్తమ విద్యార్ధుల అవార్డు ప్రధానోత్సవంలో మండలకేంద్రమైన ఉదయగిరికి చెందిన షేక్.ఖాజాఆవేజ్ అనే విద్యార్ధికి ఉప ముఖ్యమంత్రి అంజద్‌భాషా చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉర్దూ విద్యార్ధిగా అవార్డు అందుకున్నారు.ఉదయగిరిలోని ఇలార్‌బాయ్ వీధికి చెందిన షేక్.ఖాజాఆవేజ్ ఇడుపులపాయలో ట్రిపుల్‌ఐటీ చదువుతున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ఉత్తమ విద్యార్ధుల ఎంపికలు ఉర్దూ విభాగం నుండి ఖాజాఆవేజ్ ఎంపిక కావడం హర్షనీయమంటూ ఉదయగిరి మండల ప్రజలు,స్ధానిక ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## గిరిజనుల 16పథకాలను రద్దు చేసిన వైసీపీ




**నెల్లూరు నవంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ హయాంలో ఎస్టీల అభ్యున్నతికి ప్రవేశపెట్టిన 16సంక్షేమ పథకాలను, వైసీపీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఆ పథకాలను రద్దుచేసి వారిని అణగతొక్కుతోందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో జరిగిన ఎస్టీసెల్ సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నాడు. ఈ సందర్భంగా చేజర్ల మాట్లాడుతూ ఎన్టీఆర్, చంద్రబాబులు సీఎంలుగా ఉన్నప్పుడు గిరిజనులకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి వారి అభివృద్ధి పాటుపడేవారన్నారు. ఎస్టీసబ్ ప్లాన్‌తో పెద్దఎత్తున ఆ కాలనీల్లో సిమెంటు రోడ్లు వేశారన్నారు. ఇళ్ళ నిర్మాణాలు, తాగునీటి కోసం మంచినీటి కొళాయిలు వేసి వారి ఆర్ధికాభివృద్ధికి తోడ్పింది టీడీపీయేనని ఆయన గుర్తు చేశారు. వైసీపీ నేడు రూ.1.80లక్షలు మాత్రమే ఇంటికి నిర్మాణానికి ఇస్తే దానితో ఇళ్ళు వస్తాయాని ఆయన ప్రశ్నించారు. ఐటిడిఎ ప్రాజెక్టును చంద్రబాబు నెలకొల్పి యానాదుల సంక్షేమం కోసం నిధులు ఏర్పాటు చేయడం జరిగిందని, నేడు వైసీపీ ఆ నిధులను దారి మళ్ళించిందని వెంకటేశ్వర్లు ఆరోపించారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని గిరిజనులను చైతన్యం చేస్తూ, వైసీపీ చేసిన అన్యాయాన్ని వారికి వివరిస్తూ రానున్న ఎన్నికల్లో టీడీపీ వారు ఓట్లు వేసి గెలిపించే కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, మొగిలి కళ్ళయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి పీరిగల నవీన్, రాష్ట్ర కార్యదర్శి చెలంచర్ల సునీల్, జిల్లా ఎస్టీ విభాగం నాయకుడు కత్తి ఆదిశేషయ్య, ఎక్కోలు సుధాకర్, యాకసిరి వెంకటరమణయ్య, తాళ్ళూరి శశికుమార్, గజ్జుల చన్నకేశవ. కుడుముళ్ళ గోపాల్, చెంబేటి కొట్టయ్య, పోతురాజు రవి, దాసరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వింజమూరులో దీపావళి సంబరాలు

**వింజమూరు,నవంబర్13,ప్రభాతవార్త :** వింజమూరులో సోమవారం రాత్రి దీపావళిసంబరాలను ఘనంగా నిర్వహించారు. ఇంటిల్లిపాది చిన్నాపెద్దా తేడా లేకుండా దీపావళి పండుగను వేడుకగా ఉదయాన్నే కొత్తబట్టలు ధరించి పూజలు చేశారు. సాయంత్రం రంగురంగుల దీపాలను వెలిగించారు. మౌనమనే చీకటిపై కాంతులు వెదజల్లడమే దీపావళి. చెడుపై మంచి విజయం సాధించడమే దీపావళిగా ప్రజలంతా ఆ నరకాసురుని సంహరించిన రోజున తమ ఇళ్ళముందు దీపాల వెలుగుతో నింపి శోభాయమానంగా అలంకరిస్తారు. పిల్లలందరూ కేరింతలు కొడుతూ టపాకాయలు కాల్చారు. కాకరపూ వత్తులు తదితరాలను కాలుస్తూ ఆనందం వ్యక్తం చేశారు. దీపావళి రోజున కాల్చే టపాకాయల వలన క్రిమికీటకాలు, దోమలు పోతాయని నమ్మకం. దీపావళి పండుగను ఘనంగా నిర్వహించారు.

## జిబికెఆర్ ఎస్టీకాలనీలో దీపావళి సంబరాలు

**వింజమూరు,నవంబర్13,ప్రభాతవార్త** : వింజమూరు పంచాయతీ పరిధిలోని జిబికెఆర్ ఎస్టీకాలనీలో ఒన్ ఇండియా ఒన్ విలేజ్, దీన దేవోభవ, తిప్పిరెడ్డి చలమారెడ్డి-నారాయణమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించి దీపావళి సంబరాల అంబరాన్ని అంటాయి. ఆదివారం మాజీ జడ్పీటిసి సభ్యులు, ట్రస్ట్ చైర్మెన్ తిప్పిరెడ్డి నారపరెడ్డి ప్రతి ఏడాది దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని జిబికెఆర్ ఎస్టీకాలనీలో దీపావళి సంబరాలను జరపడం ఆనవాయితీ. అందులో భాగంగా ఆదివారం ఉదయాన్నే ఆప్రాంతంలోని చిన్నారులకు దుస్తులను అందజేశారు. సాయంత్రం రామాలయం వద్ద కాలనీవాసులు , చిన్నారులతో కలసి దీపావళి సంబరాలు నిర్వహించారు. ముందుగా చినా న్నరులకు వివిధరకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి అనంతరం వారికి టపాకాయలు, స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా నారపరెడ్డి మాట్లాడుతూ తమ తండ్రి తరం నుండి ఈప్రాంతంలోని వాసులతో విడదీయరాని బంధం ఉందనా న్నరు. నాటి నేటి వరకు తన అన్న కృష్ణారెడ్డితో కలసి దీపావళి సందర్భంగా వారితో సరదాగా ముచ్చటించి వారిని చదువుల వైపు దృష్టి సారించేలా చేశారు. అనంతరం దీపావళి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాట్ల శ్రీనివాసులురెడ్డి, కృష్ణారెడ్డి, గువ్వల శ్రీనివాసులురెడ్డి, రవీంద్రరెడ్డిలు పాల్గొన్నారు.

## ఆకాశన్నంటిని టపాకాయల ధరలు

**వింజమూరు,నవంబర్13,ప్రభాతవార్త :** దీపావళి సందర్భంగా టపాకాయల ధరలు ఆకాశన్నంటగా వినియోగదారులు బెంబేలెత్తిపోయారు. ఎన్నడూ లేని విధంగా ధరలు విపరీతంగా పెరిగాయి . పట్టణంలో టపాకాయల దుకాణాదారులు సిండికేట్ కావడంతో ఏ వస్తువు కొనే రీతిలో ఉన్నాయి. చిన్నారుల కోసం అధిక ధరలు వెచ్చించి అయినా కొంటున్నారు. అసలే కరువు కాటకాలను ఎదుర్కొంటున్న ప్రజలకు ఇలాంటి పరిస్థితులు మరింత ఇబ్బందిని కల్గిస్తున్నాయి .దుకాణాదారులు అధికధరలను నిర్ణయించి ఇబ్బంది పెడుతున్నారు. వీటి వలన ప్రజలు అమ్మో దీపావళి అనే ఉందన్నారు. టపాకాయల బాక్సులపై ధరలు అధిక మొత్తంలో ఉండడం వ్యాపారులు వాటిని తగ్గించి వినియోగదారులకు ఇస్తున్నట్లు చూపడంతో ధరల నిర్ణయ పట్టిక లేకపోవడంతో వినియోగదారులు అసహనం వ్యక్తం చేశారు.

## నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

**వింజమూరు,నవంబర్13,ప్రభాతవార్త :** వింజమూరులోని గ్రంథాలయంలో మంగళవారం నుండి గ్రంథాలయ వారోత్స వాలు ఈనెల 20వ తేదీ వరకు జరుగుతాయని గ్రంథాలయాధికారి జ్యోతి కొండయ్య తెలిపారు. గ్రంథాలయంలో మంగళవారం కరపత్రాలను ఆవిష్కరించి జవహర్‌లాల్‌నెహ్రూ జయంతి వేడుకలను నిర్వహిస్తామన్నారు. 15నపుస్తక ప్రదర్శన, 16న జాతీయ ఉద్యమ వీరులు డాక్టర్ వెంకటరమణయ్య, పాతూరు నాగభూషణంల సంస్కరణ, 17న కవిసమ్మేళనం, 18న విద్యార్థులకు వ్యాసరచన, 19న మొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ కి నివాళులు, 20న అక్షరాస్యత దినోత్స వ వేడుకలు, గ్రం థాలయ వారోత్స వాల ముగింపు వేడుకలు నిర్వహిస్తామన్నారు. వారోత్స వాల్లో గ్రంథాలయ ఆవశ్యకత, పుస్తక పఠన ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమాలకు పురప్రముఖులు, ప్రజలు హాజరు కావాలని కోరారు.

## చేజర్లలో ఘనంగా దీపావళి సంబరాలు

**చేజర్ల,నవంబర్13,ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని అన్ని గ్రామాల్లో దీపావళి పండుగను ఆదివారం పిల్లలు, పెద్దలు ఘనంగా జరుపుకున్నారు. కాగా నరకాసురుడు అనే చెడు రాక్షసుడని లక్ష్మీదేవి సంహరించిన సందర్భంగా చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ప్రజలు పండుగను జరుపుకున్నారు. పిల్లలు కాకరవత్తులు, చిచ్చుబుడ్లు వెలిగించి ఆనందం వ్యక్తం చేశారు. అలాగే పెద్దలు బాణాసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. సాయంత్రం సమయంలో మహిళలు ప్రతి ఒక్కరూ ఇంటిల్లిపాది దీపాలు వెలిగించి సంతోషం వ్యక్తం చేశారు. దీపావళి పండుగను ప్రజలందరూ ఘనంగా జరుపుకున్నారు.

## ఇందుకూరు సచివాలయానికి ప్రసన్న రాక

**ఇందుకూరుపేట,నవంబర్13,ప్రభాతవార్త** కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి మంగళవారం ఇందుకూరుపేట 2/2 సచివాలయానికి వస్తున్నట్లు వైయస్సార్‌సిపి కార్యాలయం వారు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఆయన పాల్గొని జెండాను ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా డిజిటల్ బోర్డు ఆవిష్కరణగావిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,వాలంటీర్లు, గృహసారధులు హాజరు కావాలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## వైసిపి పాలనలోనే రైతులకు న్యాయం

**కావలి,నవంబరు 13 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగనన్న పాలనలోనే రైతులకు అన్ని విధాల న్యాయం జరిగిందని వైఎస్ఆర్ రైతు సంఘం నాయకుడు మెట్టు మాల్యాద్రియాదవ్ తెలిపారు. కావలి జెండా చెట్టు సెంటర్‌లో సోమవారం జరిగిన రైతుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి సచివాలయంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి సకాలంలో రైతులకు స్వచ్ఛమైన ఎరువులు, పురుగుమందులు అందజేస్తున్నారన్నారు. వ్యవసాయ సీజన్‌లో రైతుల అకౌంట్లలో నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. బ్యాంక్‌లలో రైతులకు రుణ సదుపాయం కల్పిస్తున్నారన్నారు. తెలుగుదేశం పాలనలో రైతులు అన్ని విధాల నష్టపోయారన్నారు. రానున్న ఎన్నికలలో రైతులు జగనన్నకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో జరుగుమల్లి పెదరాయుడు, కె.శ్రీరాములు, హేమల నరేష్ పాల్గొన్నారు.

## ఈనెల 15న ప్రత్యేక విద్యుత్ అదాలత్



**కోవూరు నవంబర్ 13 ప్రభాతవార్త** కోవూరులోని నేతాజి నగర్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ దక్షణ ప్రాంత విద్యుత్ పంపిణి సంస్ద ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రాదాన కార్యలయంలో ఈనెల 15 వ తేది బుదవారం ఉదయం 11 గంటల నుండి మధ్యహ్నాం 1.30 వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి గాను ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ కె విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.కోవూరు నియో జకర్గ పరిధిలోని 5 మండలాలకు సంబందించిన విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల పరిష్కారానికిగాను ఈ వేదికను ఉపయోగించుకోవాలని కోరారు.

## ఆదాలకు శుభాకాంక్షలు తెలిపిన కొండా సోదరులు



**వింజమూరు,నవంబర్13,ప్రభాతవార్త :** నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు ఆదాల ప్రభాకర్‌రెడ్డికి దీపా వళి పండుగను పురస్కరించుకొని కెజిఆర్‌విఎస్ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు కొండా రమణాజీ, కొం డా వెంకటప్రసాద్‌లు ఆదాల ప్రభాకర్‌రెడ్డిని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చీకటిపై వెలుగు , చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం , దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయంగా దీపావళి పండుగను జరు పుకుంటామన్నారు. ఈపండుగ ప్రజలందరి జీవి తాల్లో ఆనంద వెలుగులు నింపాలని కొండా సోదరులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదాల ప్రభాకర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలపడం ఆనందంగా ఉందన్నారు.

## శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో కార్తికమాస కరపత్రం విడుదల

**బుచ్చి నవంబర్ 13 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానంలో కార్తిక మాసం కరపత్రాన్ని ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీసుబ్రమణ్యంనాయుడు, పుట్టా లక్ష్మీకాంతమ్మ, కార్యనిర్వహణాధికారి విరుపార్ఝుల గిరికృష్ణ,ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు గుమ్మ రఘురామయ్య, గుంటూరు కామేశ్వరీ అలయఅర్చకులు విడుదల చేశారు. ఈనెల 14 వ తేది నుండి డిసెంబర్ 12 వ తేది వరకు కార్తీకమాసం పురస్కరించుకొని ముఖ్యమైన పర్వదినాలలో స్వామి అమ్మవార్లకు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 20వ తేది మొదటి సోమవారం లక్షదీపోత్స వం, 27 వతేది రెండోవ సోమవారం అన్నాబిషేకం, డిసెంబర్ 4వ తేది మూడవ సోమవారం రుద్ర హోమం,10వ తేది ఆదివారం ప్రదోష కాల వృషాభార్చన, 11 వ తేది నాల్గో వసోమవారం పెన్నా హారతి జరుగుతా యనిభక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని,అమ్మవారిని దర్శించుకొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.



## నరసింహకొండకు జనసేన నాయకుల పాదయాత్ర

**నెల్లూరు,నవంబరు13 ప్రభాతవార్త-విద్య** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలు అఖండ విజయం సాధించి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయ్యాలని కోరుకుంటూ జనసేన నాయకుడు పావు జెన్ని చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక విఆర్‌సి కూడలి నుండి నెల్లూరు రూరల్ పరి ధిలోని నరసిం హ కొండవరకు పాదయాత్రను నిర్వ హించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మా ట్లాడుతు రాష్ట్రంలో వైకాపా హయాంలో ప్రజలు నా నా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి చేస్తున్న అరాచక పాల నకు చరమగీతం పాడాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. వైకా పాను బుద్ధిచెప్పి ప్రజా ప్రభు త్వం ఏర్పాటుచేసే సత్తా తెలుగుదేశం, జనసేన పార్టీల కలయికకే ఉందని స్పష్టంచేశారు. తమ పార్టీల కలయికను ప్రజలు స్వాగతిస్తున్నారని, పర్యటించిన అన్నీ ప్రాంతాల్లో బ్రంహరథం పడుతున్నారని తెలి పారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీలు అఖండ విజయం సాదిస్థాయని ఆశాభావం వ్యక్తంచేశారు. దారి పొడ వునా తమకు ఉత్సా హం నింపిన అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తొలుత విఆర్‌సి కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాద యాత్రను ప్రారంభించారు. స్థానిక ఇరుకళల పరమే శ్వరి అ మ్మవారి దేవస్థానం వద్ద చిరంజీవి యువత నాయకులు ఏటూరి రవికుమార్, కారంపూడి కృ ష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు ఈగి సురేష్‌లు పాద యాత్ర చేస్తున్న వారికి సంఘీభావం తెలిపారు. అలాగే పొట్టేపాలెం వద్ద జనసేన పార్టీ సూళ్లూ రుపేట నియోజకవర్గఇన్‌చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ పాదయాత్రకు సంఘీభావంగా వారితో కలిసి కొంత దూరం నడిచి ఉత్సా హపరిచారు. నాయకులు కుక్క ప్రభాకర్ ,



కందల వెంకటేష్, చిత్తూరు రాము, పెనేటి శ్రీకాంత్, పిన్నింటి నాగ తేజ, నాగ ప్రకాష్, పొంగూరు

## ఇసుక టిప్పర్లను అడ్డుకున్న జనసేన నాయకులు

**సంగం నవంబర్ 13 ప్రభాతవార్త** సంగం మండలం అనసూయనగర్ నుండి వస్తున్న ఇసుక టిప్పర్లను జనసేన నాయకులు ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి నలిశెట్టి శ్రీదర్ నేతృత్వంలో అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా అధిక లోడ్లతో దువ్వూరు గ్రామం నుండి లారీలు వెళ్తు ఉండడం వల్ల దువ్వూరు గ్రామంలోని రోడ్లు దెబ్బతింటున్నాయని జనసేన నేతలు ఆరోపించారు.

**దాడి చేశారంటు ఫిర్యాదు** దువ్వూరు వద్ద ఇసుక టిప్పర్లు అడ్డుకున్నందుకు వైకాపానాయకులు తమపై దాడి చేశారంటు జనసేన నాయకులు నలిశెట్టి శ్రీదర్ నేతృత్వంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇసుక టిప్పర్లు అక్రమ రీచ్ నుండి ఇసుక తీసుకొని వెళుతున్నాయని ఆరోపించారు.



## రక్తదాన ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత కాటంరెడ్డి ఆదినారాయణరెడ్డి

**కావలి, నవంబరు 13 ప్రభాతవార్త** రక్తదాన ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాతలలో స్వర్గీయ కాటంరెడ్డి ఆదినారా యణరెడ్డి ముఖ్యుడని కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్ తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో కాటంరెడ్డి ఆదినారాయణరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నెల్లూరు జిల్లాలో రక్తదానంపై సామాన్యులకు అవగాహన లేని సమయంలో ప్రచారానికి దూరంగా వుంటూ ఆయన పదుల సంఖ్యలో రక్తదానం చేసి రక్త దాన ఉద్యమానానికి స్ఫూర్తినిచ్చారన్నారు.అజ్ఞాత రక్తదాతగా పేరు గడించారన్నారు. ఈ కార్యక్రమంలో సా యి కోఆపరేటివ్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ గోసల గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సరైన వైద్య సదు పాయాలు లేని సమయంలో కలరా మహమ్మారి ప్రబలిందన్నారు. ఆనాడు కలరా బాధితులకు సేవలందిం చిన మహనీయుడు కాటంరెడ్డి ఆదినారాయణరెడ్డి అని తెలిపారు. పూనూరు మురళీధర్‌రెడ్డి,పద్మనాభరెడ్డిలు మాట్లాడుతూ పేద ప్రజలకు మద్రాసు కార్పొరేట్ ఆసుపత్రులలో స్వీయ నిధులతో ఆదినారాయణరెడ్డి వైద్యం అందించి ఆదుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా పాలక మండలి సభ్యులు, కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి, ఏరియా వైద్యశాల అడ్వయిజరీ కమిటీ



బాధ్యుడు కలికి శ్రీహరిరెడ్డి, ఒరుగంటి వెంకటేశ్వర్లు, మధురాంతకం నళిని, సతీష్‌రెడ్డి, టీం సేవియర్స్ ప్రణీత్, సౌందర్య, దీపిక, షణ్ముక, బి.ఎస్.ప్రసాద్, రక్త నిధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చలో విజయవాడను విజయవంతం చేయాలి

**కావలి, నవంబరు 13 ప్రభాతవార్త** ఈ నెల 15వ తేది సిపియం ఆధ్వర్యంలో ప్రజారక్షణ బేరి బస్సు యాత్ర బహిరంగ సభ విజయవాడలో జరుగుతుందని విజయవంతం చేయాలని సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య తెలిపారు. సోమవారం సిపియం పార్టీ కార్యాలయంలో బహిరంగ సభ వాల్‌పో స్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా పసుపులేటి మాట్లాడారు. విజయవాడలోని యంవి స్టేడియంలో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సభలో సిపియం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివా సరావు,ఆలిండియా ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు యం.ఎ.గఫూర్, రాష్ట్ర నేత ఎస్.పుణ్యవతిలు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక,ప్రజా, రైతు వ్యతిరేక విధానాలతో పాటు రాష్ట్రానికి రావాల్సి న విభజన హామీలపై అవగాహన కల్పిస్తారన్నారు. ఈ బహిరంగ సభకు ప్రజలు, కార్మికులు, రైతులు, నిరుద్యోగులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ నాయకులు ఎస్.కె.అమీర్‌బాషా, పసుపులేటి తిరుపాలు, కె.చెన్నయ్య, టి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.





## కార్తీకమాసపూజలకు ముస్తాబైన శైవక్షేత్రాలు

ఫోటోలు: నందా మాల్యాద్రి

